ఓ అల్లాహ్, నిశ్చయంగా నేను ఒక మానవుడ్ని మాత్రమే. కావున ముస్లింలలో ఏ వ్యక్తినైనా నేను దూషించినా, శపించినా లేదా కొరడాతో కొట్టినా, నీవు దానిని అతని కొరకు శుద్ధీకరణగా మరియు కారుణ్యంగా చేయుము

అబూ హురైరహ్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: «ఓ అల్లాహ్, నిశ్చయంగా నేను ఒక మానవుడ్ని మాత్రమే. కావున ముస్లింలలో ఏ వ్యక్తినైనా నేను దూషించినా, శపించినా లేదా కొరడాతో కొట్టినా, నీవు దానిని అతని కొరకు శుద్ధీకరణగా మరియు కారుణ్యంగా చేయుము».
[ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా దుఆ చేశారు: ఓ అల్లాహ్! నేను కేవలం ఒక మానవుడిని. మానవులకు కోపం వచ్చినట్లే నాకూ కోపం వస్తుంది. కనుక నేను ఏ విశ్వాసినైనా బాధపెట్టినా లేదా దూషించినా, శపించినా లేదా నీ కారుణ్యం నుండి దూరం చేయమని ప్రార్థించినా లేదా కొరడాతో కొట్టినా, దానిని అతని కొరకు శుద్ధిగా, నీ సామీప్యంగా, పవిత్రతగా, ప్రాయశ్చిత్తంగా మరియు నీవు అతనిపై కురిపించే కారుణ్యంగా మార్చు.

http://www.sunnah.global/hadeeth/te/show/65812